



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
శుక్రవారం 30 మే 2025

# ముగిసిన మహానాడు పండుగ

- చరిత్రలో నిలిచిపోయేలా కడపలో మహానాడు నిర్వహణ
- చివరిరోజు సభకు భారీగా తరలివెళ్లిన ప్రకాశం పసుపుదళం
- సభపై రెట్టింపు ఉత్సాహంతో కనిపించిన జిల్లా ప్రజాప్రతినిధులు
- మహానాడు ఏర్పాట్ల బాధ్యతలను చక్కబెట్టిన జిల్లా నేతలు
- పార్టీ పెద్దల నుంచి నేతలకు ప్రశంసలు
- సభా ప్రాంగణంలో సందడి చేసిన జిల్లా నేతలు, యువత, తెలుగు మహిళలు
- మూడు రోజుల తర్వాత కడప నుంచి నేతలు ఇంటికి తిరుగు ప్రయణం





ఒంగోలు, మేజర్‌న్యూస్ : కడపలో ప్రతిష్టాత్మంగా చేపట్టిన తెలుగుదేశం మహానాడు పండుగ గురువారంతో ముగిసింది. ఈనెల 27, 28, 29 తేదీల్లో మహానాడు కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. కడప పురవీధులు పసుపుమయం అయ్యాయి. ఎన్నడూలేని విధంగా చరిత్రలో నిలిచి పోయేలా కడపలో మహానాడు జరిగింది. ఈ మహానాడుకు ఒకరోజు ముందుగానే ఉమ్మడి ప్రకాశం జిల్లా మంత్రులు, ఎంపిలు, శాసన సభ్యులు, ముఖ్యనేతలు కడపకు చేరుకున్నారు. వారి ఆదేశాలతో ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు కడపకు కదిలారు. చివరి రోజు ఇంకా భారీగా సంఖ్యలో జిల్లా నుండి సభకు తరలివచ్చారు. ఆయా నియోజకర్గ శాసన సభ్యులు, ఇన్‌చార్జ్‌ల ఆదేశాలతో బస్సులు ఏర్పాటు చేసుకొని కడప సభకు బయలుదేరి వెళ్లారు. మొదటి రోజు నుంచి చివరిరోజు వరకు సభపై ప్రకాశం ప్రజా ప్రతినిధులు ఫుల్ జోష్‌గా కనిపించారు. మహానాడు ఏర్పాట్ల బాధ్యతలను జిల్లా నేతలకు అప్పగించడంతో వాటిని చక్కగా పర్యవేక్షించారు. దీంతో రాష్ట్ర పెద్దల నుంచి నేతలు ప్రశంసలు అందుకున్నారు. మరో మారు తెలుగుదేశం జాతీయ అధ్యక్షులుగా నారా చంద్రబాబు నాయుడు నియమితులవ్వడంతో ఆయన్ను జిల్లా నేతలు అయన్ను కలిసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మూడు రోజుల పాటు మహానాడులో ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజాప్రతినిధులు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ డోల శ్రీబాలవీరాంజనేయస్వామి, విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్, టిడిపి జిల్లా అధ్యక్షులు, పర్యాటక శాఖాభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, శాసనసభ్యులు బీఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, ఎంఎం కొండయ్య, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఏలూరి సాంబశివరావు, డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, దర్శి ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, వైపాలెం ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు, జిల్లా ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## పెద్దగంజాం ప్రజల కలను నెరవేర్చిన చంద్రన్న, సాంబన్న



- సీఎం హామీ రోడ్ల నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్
- కొత్తగొల్లపాలెం పర్యటనలో ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తి
- రూ.3.15 కోట్లు విడుదల చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు
- పెద్దగంజాం నుంచి రాజుబంగారుపాలెం వయా ఎన్టీఆర్ వారధి కొత్తగొల్లపాలెం వరకు డిఎంఎఫ్ గ్రాంట్ కింద నిధులు మంజూరు

పర్చూరు, మేజర్‌న్యూస్: చిన్నగంజాం, పెద్దగంజాం గ్రామాల ప్రజల కలను ముఖ్యమంత్రి చంద్ర బాబు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు సాకారం చేశారు. పెద్దగంజాం నుంచి రాజుబంగారు పాలెం వయా ఎన్టీఆర్ వారిధి మీదుగా కొత్త గొల్లపాలెం వరకు రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ. 3.15 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు కలెక్టర్ వెంకటమురళి డిఎంఎఫ్ కింద నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ప్రజల చిరకాల కోరిక నెరవేర నుంది. వైసిపి ప్రభుత్వం హయాంలో రోడ్డు ఎలాంటి మరమత్తులు నోచు కోకపోవడంతో అస్తవ్యస్తంగా మారింది. ప్రజల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత చిన్నగంజాం మండలం పెద్దగంజాం పేదల సేవలో కార్యక్ర మానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే ఏలూరి రోడ్డు నిర్మాణం చేపట్టాలని తక్షణమే నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే ఏలూరి

మిగతా 3లో

## పర్యావరణాన్ని కాపాడుతూ
## పరిశ్రమలు నడపాలి: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల

జిల్లాలో పర్యావరణాన్ని కాపాడుతూ పరిశ్రమలను నడుపుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి సూచించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో ఆక్వా పరిశ్రమలు, రిసార్ట్స్ యజమానులు, హోటల్ యజమానులతో పర్యావరణ పరిరక్షణపై తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆక్వా పరిశ్రమల్లో విడుదల చేసిన వ్యర్థ పదార్థాలను నిల్వ చేయడానికి తప్పనిసరిగా అర ఎకరా భూమిని కేటాయించాలని చెప్పారు. ఆక్వా పరిశ్రమల్లో విడుదల చేసిన వ్యర్థ పదార్థాలను పంట కాలువల్లోకి విడుదల చేయకుండా కట్టడి చేయాలని చెప్పారు. ఇరిగేషన్ వనరులు దెబ్బతినకుండా పర్యావరణాన్ని కాపాడాలని యజమానులను కలెక్టర్ కోరారు. రొయ్య ప్రాసెసింగ్ యూనిట్లు ప్రభుత్వం ఆదేశాలను పాటించాలని యాజమాన్యానికి చెప్పారు. రొయ్య ప్రాసెసింగ్ యూనిట్లు 45 రోజుల్లోగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో ఆక్వా హేచరీలు 20 ఉన్నాయని, వీటిలో ఏడు ఆక్వా హేచరీలకు లైసెన్స్ లేవని అన్నారు. లైసెన్సులు లేని హేచరీలు నెల రోజుల్లోగా లైసెన్సులు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో రిసార్ట్స్ యజమానులు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి గాజు ప్లేట్లను, గాజు బాటిల్స్ వినియోగించాలని చెప్పారు. జిల్లాలో రిసార్ట్స్ యజమానులు కోస్టల్ రెగ్యులేషన్ చట్టానికి లోబడి నిర్మాణాలు చేపట్టాలని చెప్పారు. రిసార్ట్స్ యజమానులు పర్యాటకులకు మంచి అనుభూతి ఇచ్చే విధంగా సేవలు అందించాలని చెప్పారు. రిసార్ట్స్ యజమానులు పర్యాటకులకు సముద్రంలోకి ఈతకు వెళ్లే సమయంలో సూచనల బోర్డులను తప్పనిసరిగా ఇవ్వాలని చెప్పారు. పర్యాటకులను ఉత్సాహపరిచే విధంగా ప్లాస్టిక్ ఫ్రీ బోర్డులను రిసెప్షన్లో ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. జిల్లా పంచాయతీ అధికారి, మత్స్య శాఖ జెడి, జిల్లా పర్యాటక శాఖ అధికారి, పొల్యూషన్ బోర్డ్ అధికారులు పరిశ్రమలను, రిసార్ట్స్‌ను, హోటళ్లను జాయింట్ ఇన్స్పెక్షన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, గ్రామీణ నీటి సరఫరాశాఖ ఎస్ఈ అనంతరాజు, జిల్లా పరిశ్రమలశాఖ మేనేజర్ రామకృష్ణ, పొల్యూషన్ బోర్డ్ ఇఇ రాఘవరెడ్డి, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, చీరాల రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# యోగాతోనే మానసిక ఉల్లాసం: ఎంపిడివో మస్తాన్‌వలి



కొమరోలు, మేజర్‌న్యూస్: యోగాతోనే మానసిక ఉల్లాసం సాధ్యమవుతుందని శారీరక మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుందని గురువారం కొమరోలు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన యోగాంధ్ర శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి తెలియజేశారు. కొమరోలులోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో యోగాంధ్ర శిక్షణ కార్యక్రమాన్ని మూడవ రోజు కొనసాగించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి మాట్లాడుతూ మానవుడు మారుతున్న సమాజంలో తీవ్ర ఒత్తిడి మధ్య అనారోగ్యం పాలవుతున్న ప్రస్తుత తరుణంలో, యోగా ద్వారానే మానసిక శారీరక ఒత్తిడి నుంచి ఉపశమనం లభించేలా యోగ ఉపయోగపడుతుందని, అందుకే ఇంటర్నేషనల్ యోగ దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వం యోగాంధ్రా సర్వేను నిర్వహిస్తూ యోగ శిక్షణను ఈనెల 31 దాకా మండల కేంద్రంలో అనంతరం గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఉద్యోగులతో పాటు ప్రజలు కూడా పాల్గొనేలా అవగాహనపరిచి పోటీలు నిర్వహించటం యోగ పట్ల ఆసక్తులను చేయటం యోగ ప్రాముఖ్యతను యోగా వల్ల పొందే మేలులను వివరించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అందుకే ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్కరూ యోగేంధ్ర కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడమే కాకుండా ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, పొదుపు మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో రేషన్ పంపిణీ





కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ పంపిణీకి సమాయత్తం చేసినందున రేషన్ డీలర్లు అందరూ రేషన్ పంపిణీ పండుగ వాతావరణంలో పంపిణీ జరిగేలా చూడాలని తాసిల్దార్ డి.భాగ్యలక్ష్మి గురువారం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రేషన్ డీలర్లు వీఆర్వోల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి స్థానిక డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య అధ్యక్షత వహించగా, ఎన్ఫోర్స్మెంట్ డిటిఎస్ రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ-పాస్ మిషన్, వేయింగ్ మిషన్, బ్లూటూత్, ధరల పట్టిక, స్టాక్ రిజిస్టర్, క్యూఆర్ కోడ్ తదితర అంశాలపై డీలర్లకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచనలుగా తెలియజేయడం జరిగింది. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ రేషన్ షాపులు ఒకటో తేదీ ఖచ్చితంగా ఏడు గంటలకే తెరచి ఉంచి 8 గంటల నుండి 12 గంటల వరకు తిరిగి సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు విధిగా పంపిణీ చేయాల్సి ఉంటుందని, అలాగే వృద్ధులకు వికలాంగులకు రేషన్ షాప్‌కు రాలేక నడవలేక ఉన్న వినియోగదారులకు మధ్యాహ్నం 12 గంటల నుండి నాలుగు గంటల మధ్య సమయంలో పంపిణీ చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. మండలంలో సుమారు 26 రేషన్ షాపుల ద్వారా 11600 మంది రేషన్ కార్డుదారులకు రేషన్ పంపిణీ జరగాల్సి ఉందని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్డీయు ఆపరేటర్లను పక్కకు పెట్టి చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణీకి నిర్ణయం తీసుకున్నందున డీలర్లు అందరూ బాధ్యతగా, విధిగా పండుగ వాతావరణంలో రేషన్ను పంపిణీ చేసి, ప్రభుత్వ ప్రతిష్టను పెంచాల్సిన అవసరం ఉందని వారు తెలియజేశారు. కార్యక్రమంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ సల్మాన్, స్థానిక సిబ్బంది దేవా నాయక్, రంగా, శ్రీవిద్య, విఆర్వోలు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## మహానాడుకు తరలివెళ్ళిన టిడిపి శ్రేణులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు, శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పిలుపు మేరకు, వారి సోదరుడు, యువతలో ఆదర్శంగా నిలుస్తున్న ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో విశేష స్పందనతో కడప మహానాడు సభకు బయలుదేరారు. మహానాడు టీడీపీ కార్యకర్తల గుండెచప్పుడు, ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతిరూపం. ఇలాంటి విశిష్ట సందర్భానికి గిద్దలూరు నియోజకవర్గం నుంచి వచ్చిన భారీ కాన్వాయ్ ఆకర్షణీయ అంశమైంది. 50 బస్సులు, 150 కార్లు, ఇతర వాహనాలతో, వందలాది కార్యకర్తల కేరింతలు, టీడీపీ నినాదాలు మార్మోగాయి. గిద్దలూరు నియోజకవర్గం నుండి వచ్చిన ప్రతీ కార్యకర్త ముఖంలో ఆత్మవిశ్వాసం, పార్టీ పట్ల నిబద్ధత వెల్లివిరిసింది. వీరి సంకల్పం తారస్థాయికి చేరిందని చెప్పడం అతిశయోక్తి కాదు. ఈ సందర్భంగా కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు నాయకత్వం అవసరం ప్రజలకు స్పష్టమైందన్నారు. ఈ మహానాడు సభలో పాల్గొనడం ద్వారా మనం పార్టీకి మద్దతు చూపడమే కాకుండా, ప్రజల ఆశయాలను ప్రతిబింబిస్తున్నాయని, పార్టీ కోసం ప్రతి కార్యకర్త పోరాట యోధుడిగా మారారని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి, అభిప్రాయ స్వేచ్ఛ, ప్రజా సంక్షేమమే తెలుగుదేశం లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని మండల నాయకులు, కార్పొరేటర్లు, సర్పంచ్‌లు, యువ నాయకులు, మహిళా నాయకులు, పెద్దఎత్తున తరలివెళ్ళారు.



## యోగా శిక్షణకు విశేష స్పందన

కొల్లూరు, మేజర్ న్యూస్: కొల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో యోగా శిక్షణ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహారావు మాట్లాడుతూ జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఒక్కరూ యోగ ప్రతి రోజు చేయాలన్నారు. యోగ శిక్షణ, దృవీకరణను అందించడం ను రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. గ్రామ సచివాలయ సిబ్బందికి యోగా శిక్షణను నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు.

## యోగాతోనే ఆరోగ్యం



నగరం, మేజర్‌న్యూస్ : యోగా చేసిన వారిలో ఎలాంటి అనారోగ్యాలు కన్పించవని, ప్రతి రోజూ క్రమం తప్పకుండా యోగా చేసి మానసికంగా, శారీరకంగా ఆరోగ్యవంతులుగా ఉండాలని ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సచివాలయ, కార్యాలయ సిబ్బందికి యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ డాక్టర్ మాధురి, యోగా శిక్షకులు దీప్తిరేఖ, సుమిధ, ప్రిస్కిల్లా, ఆయా శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న మిషన్ లోగో ఆవిష్కరణకు 'అన్నా'కు ఆహ్వానం



మార్కాపురం, మేజర్‌న్యూస్: కడప జిల్లా వేంపల్లిలో ఈ నెల 31న జరిగే జగనన్న మిషన్ లోగో లాంచ్ కి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమంలో పాల్గొనాలని మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి, గిద్దలూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబుని ఆహ్వానించారు. కార్యక్రమంలో జగనన్న మిషన్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల బకాయిలు విడుదల చేయాలి



చుండూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ఉపాధి కూలీలకు గత 8 వారాలుగా వేతనాలు విడుదల చేయలేదని వెంటనే విడుదల చేయాలని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి. ఆగస్టీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గురువారం అయన చుండూరు మండలం లో ఉపాధి పని ప్రదేశాలు పర్యటించి ఉపాధి కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కూలీలు పలు సమస్య లు తమ ద్రుష్టి కి తెచ్చారన్నారు. అగస్టీన్ మాట్లాడుతూ యోగా తో కడుపు నిండదని,వేతనాలు విడుదల చేస్తే కడుపు నిండుతుందన్నారు. ప్రతి కుటుంబానికి 100 రోజులు ఉపాధి పని కల్పించాల్సి ఉండగా ఎక్కడా అమలు జరగడం లేదని,కేంద్ర ప్రభుత్వం ఉపాధికి గత సంవత్సరం కంటే నిధులు తగ్గించిదని విమర్శించారు. మేట్ల కు పారితోషకం పునరుద్ధరించాలని,పనిలో గాయాలు అయితే కనీసం మెడికల్ కిట్స్ కూడా ఇవ్వడం లేదని,పలుగు,పార పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## జూన్ 9వరకు ప్రత్యేక అవసరాల చిన్నారుల సర్వే




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: సమగ్రశిక్షా ఆంధ్రప్రదేశ్ వారి ఉత్తర్వుల ప్రకారం సమగ్రశిక్షా బాపట్ల ఇన్ క్లూజివ్ ఎడ్యుకేషన్ విభాగం ఉత్తర్వుల మేర స్థానిక భట్టిప్రోలు మండలంలోని అన్ని గ్రామాల లో జరుగుతున్న ప్రత్యేక అవసరాల చిన్నారుల సమగ్ర సర్వే జూన్ 9వ తేదీ వరకు జరుగుతాయని మండల విద్యాశాఖ అధికారులు పులి లాజర్ ఎన్ దేవరాజులు గురువారం తెలిపారు. ఈ కార్యక్రమం మొత్తం సమగ్ర శిక్షా బాపట్ల ఎ.పి.సి గారైన యం.నాగిరెడ్డి సమక్షంలో, ఇన్క్లూజివ్ ఎడ్యూ కేషన్ కో.ఆర్డినేటర్ మట్టా. జ్యోత్స్న ద్వారా పర్యవేక్షించబడుతుం దన్నారు. ఇ.ఇ.డి. టీచర్స్ డి.మేరీ ఇవాంజలిన్,కె రత్నాకర్ ల ద్వారా పూర్తిగా పర్యవేక్షించబడుతుందన్నారు. కనుక తల్లిదండ్రులు చిన్నారుల పట్ల తగిన శ్రద్ధ కలిగి వివరాలు ఇ.ఇ.డి.టీచర్ కు తెలియపరచి,సమగ్ర శిక్షా అందిస్తున్న ప్రతి ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని ఎంఈఓ లు కోరారు.

## ఆంజనేయస్వామి విగ్రహానికి పాలాభిషేకాలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన జరుగుమల్లిలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి విగ్రహం ఆవిష్కరణ ఈనెల 31వ తేదీన నిర్వహిస్తున్నట్టు నిర్వాకులు తెలిపారు. అయితే గురువారం ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో దంపతులచే అభిషేకాలు, హెూమాలు చేపట్టినట్టు ఆయన తెలిపారు.

## వెంకటరెడ్డికి అన్నా నివాళి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మిర్జాపేట పంచాయతీ పరిధిలోని కారూమనుపల్లె గ్రామం నందు దొండపాటి వెంకటరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ సమనవ్యకర్త అన్నా రాంబాబు వెంకటరెడ్డి పార్ధీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# పెద్దగంజాం ప్రజల కలను నెరవేర్చిన చంద్రన్న, సాంబన్న

**మొదటి పేజీ తరువాయి**

సాంబశివరావు అడిగిందే తడవుగా సీఎం చంద్రబాబు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ మేరకు ఇంచార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశాలతో కలెక్టర్ వెంకటమురళి జిల్లా మినరల్ ఫండ్ నుంచి రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదల చేశారు ఈ మేరకు రూ 3.15 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దగంజాం నుంచి రాజుబంగారుపాలెం రొంపేరు మీదుగా ఎన్టీఆర్ వారధి వరకు రూ. 2 కోట్లు విడుదల చేశారు. అలాగే పెద్దగంజాం నుంచి కొత్త గొల్లపాలెం వరకు బీటి రోడ్డు నిర్మాణానికి రూ.1.15 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో చిన్నగంజాం మండలం ప్రజల కళ సాకారమైంది.

**ఎన్టీఆర్ వారధికి ఇరువైపులా రోడ్డుకు నిధులు**

పెద్దగంజాం రాజుబంగారుపాలెం మధ్య ఎన్టీఆర్ వారిధి ఉంది. ఈ రహదారి గత ఐదేళ్లు ఎలాంటి అభివృద్ధికి నోచుకోకపోగా రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. గత ప్రభుత్వంలో గుంతలు సైతం పూడ్చని దుస్థితి నెలకొంది. దీంతో ప్రజల ఇబ్బందులను గమనించిన ఎమ్మెల్యే ఏలూరి రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టారు. కానీ ప్రతి పక్షంలో ఉండడంతో నిధులు రాక రోడ్డు నిర్మాణం చేపట్టలేకపోయారు. అధికారం వచ్చిన వెంటనే రోడ్డు నిర్మాణానికి చర్యలకు పూనుకున్నారు.

**స్వరూపాన్ని మార్చేందుకు సీఎంను రప్పించి**

చిన్నగంజాం తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యాన్ని ఎమ్మెల్యే ఏలూరి పెట్టుకున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన ఏ అవకాశాన్ని వదులుకోకుండా అభివృద్ధికి చర్యలు చేపట్టారు. పర్చూరు నియోజకవర్గంలో పేదల సేవలో కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం సంకల్పించింది. దీన్ని అదునుగా తీసుకొని ఎమ్మెల్యే ఏలూరి సముద్ర తీర ప్రాంతమైన పెద్దగంజాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను నిర్ణయించారు. పెద్దగంజాం పంచాయతీ పరిధిలో కొత్త గొల్లపాలెంలో సీఎం సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్త గొల్లపాలెంలో 3.50 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. పెద్దగంజాం నుంచి రాజుబంగారుపాలెం, పెద్దగంజాం నుంచి కొత్తగొల్లపాలెం వరకు రూ.1.15 రోడ్డు నిర్మాణం చేపట్టాలని అందుకు నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే ఏలూరి కోరారు. దీనికి స్పందించిన సీఎం రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. హామీ మేరకు నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

**దశాబ్దాల కల సాకారం చేసిన ఎమ్మెల్యే ఏలూరి**

అసలే మారుమూల ప్రాంతం సరైన రహదారులు, బ్రిడ్జిలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు... వర్షాకాలం వస్తే చిన్నగంజాం మండల కేంద్రానికి పెద్దగంజాంకు సంబంధాలు లేని పరిస్థితుల్లో ఎమ్మెల్యే ఏలూరి ప్రజలు కష్టాలను చూసి చలించారు. తనను గెలిపిస్తే దశాబ్దాల కలను నెరవేరుస్తానని పెద్దగంజాం చిన్నగంజాం గ్రామాల మధ్య ఎన్టీఆర్ వారిది నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. తాను గెలిచిన తర్వాత మళ్లీ ఓటు అడిగేందుకు ఆ బ్రిడ్జి పైనే నడిచి వస్తానని హామీ ఇచ్చారు. అఖండ విజయం సాధించిన ఎమ్మెల్యే ఏలూరి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పట్టుబట్టి ప్రభుత్వ పెద్దలను ఒప్పించి 70 ఏళ్ల ప్రజల స్వప్నాన్ని నెరవేర్చారు. రొంపేరు సమస్యకు పరిష్కారం చూపారు. రొంపేరు ఎన్టీఆర్ వారిధిపై నడుచుకుంటూ వెళ్ళి ప్రజలను ఓటు అడిగారు. ఈ రెండు ప్రాంతాలను కలుపుతూ రహదారి నిర్మాణం చేపట్టారు. వైసిపి ఐదేళ్ల పాలనలో మెయింటెనెన్స్ లేక అస్తవ్యస్తంగా మారింది. ఈ దుస్థితిలో ఉన్న రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషితో కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ. 3.15 కోట్లు విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు, ఏలూరి సాంబశివరావు ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టర్ వెంకట మురళి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రేషన్‌షాప్‌లను పరిశీలించిన తహశీల్దార్



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న రేషన్ షాప్స్‌ను తర్లుపాడు తహసీల్దార్ కెకె కిషోర్ కుమార్ పరిశీలించారు. వచ్చే నెల నుండి ఇంటింటికి రేషన్ ఇచ్చే వాహనాలు ప్రభుత్వం రద్దు చేయటంతో రేషన్ షాప్స్ వద్దనే రేషన్ ఇవ్వటం జరుగుతుందని రేషన్ డీలర్లకు తీసుకోవాల్సిన తగు సూచనలను తెలియజేశారు. లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి రేషన్ అందేల తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి రెడ్డి, విఆర్ఓ శివకాశీ, విఆర్ఓ షరీఫ్, జూనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, విఆర్ఏలు చెన్నయ్య, రంగయ్య పాల్గొన్నారు.

## వికసిత్ కృషి సంకల్ప అభియాన్ యాత్ర



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ - ప్రీ-ఖరీఫ్ కార్యక్రమాన్ని కెవికె కార్యక్రమ సమన్వయ కర్త కేంద్ర, రాష్ట్ర శాస్త్రవేత్తలు, జిల్లా అనుబంధ శాఖ అధికారులు, కెవికె సభ్యుల సమక్షంలో జెండా ఊపి ప్రారంభించారు. కె వి కె దర్శి నుండి మూడు బృందాలుగా కురిచేడు మండలంలోని పొట్లపాడు, కురిచేడు గ్రామాలు, దొనకొండ మండలంలోని ఆరేళ్ళపాడు, తెల్లపాడు గ్రామాలు, పొదిలి మండలంలోని ఆముదాలపల్లి, పొదిలి-3 గ్రామాలలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ - ప్రీ-ఖరీఫ్ నిర్వహించారని జెలియజేశారు. ఈ కార్యక్రమాలలో రైతులతో ప్రత్యక్షంగా కేంద్ర, రాష్ట్ర నుండి అన్నీ విభాగాల శాస్త్రవేత్తలలు జిల్లా నుండి వ్యవసాయ అనుబంధ శాఖల అధికారు స్వయంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకొని వారి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గురువారం నుండి జూన్ 12 వరకు జిల్లాలో వివిధ మండలలో పర్యటిస్తారని డాక్టర్ రమేష్ తెలియజేశారు.

## చౌక దుకాణాన్ని తహశీల్దార్ వెంకటేశ్వరరావు తనిఖీ




త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పేద మజీద్ కుటుంబాల వారి శ్రేయస్సు కోరి ప్రవేశపెట్టిన చౌక దుకాణాల నుండి బియ్యం, చక్కెర, కందిపప్పు, నూనె తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి కిలో బియ్యం ఒక రూపాయికి చక్కెర కిలో 17 రూపాయల 60 పైసలకు మాత్రమే ఇచ్చే విధంగా అమలు చేసేందుకు గురువారం గణపవరం గ్రామంలోని చౌక దుకాణాన్ని పరిశీలించి తనిఖీ నిర్వహించారు. వినియోగదారులకు సకాలంలో ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి 8 గంటల వరకు సరుకులు అందజేయాలని డీలర్లను తాసిల్దార్ ఆదేశించారు. చక్కెర, బియ్యం మినహా కందిపప్పు నూనె ఇవ్వటం లేదని సూర్య దినపత్రిక విలేకరి ప్రశ్నించగా కేంద్ర ప్రభుత్వం నుండి సరఫరా కావలసిన నూనె, కందిపప్పు సరఫరా కావడం లేదని దీంతో వినియోగదారులకు డీలర్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయలేకపోతుందని తాసిల్దార్ సమాధానం ఇచ్చారు. ఈయన వెంట మండల రెవెన్యూ ఇన్స్పెక్టరు ముకుంద హరి, గ్రామాధికారి శివలింగయ్య, డీలర్ ఉన్నారు.




## ఆరోగ్యంగా ఉండాలంటే యోగానే మార్గం

పామూరు, మేజర్‌న్యూస్: ఆరోగ్యంగా ఉండాలంటే యోగానే మార్గమని ప్రకాశం జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ డాక్టర్ గద్దె ఏడుకొండలు అన్నారు. యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా మండలంలోని పామూరు 1 గ్రామ సచివాలయంలో యోగా ట్రైనర్స్‌కు మూడవ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ గద్దె ఏడుకొండలు, పంచాయతీ కార్యదర్శి గుడిపాటి నాగేశ్వరరావు, మాస్టర్ ట్రైనర్లుగా శిక్షణ ఇచ్చారు. యోగాభ్యాసం ప్రాముఖ్యత, దాని ప్రయోజనాలపై వారు విశ్లేషణాత్మకంగా వివరించారు. గ్రామస్థాయిలో ఆరోగ్యవంతమైన జీవనశైలిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు.

## మహానాడు 3వ రోజు సభకు తరలిన నాయకులు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: కడప గడ్డమీద మూడో రోజు మహానాడు గర్జన వేడుక మహామహులకు వేదిక అయింది. అద్భుతమైన వాతావరణంలో, జన ప్రభంజనం మధ్యలో వేదికపై నుంచి టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆత్మీయంగా పలకరించారు. నేతలంతా ఐక్యతా నినాదం చేశారు. కార్యకర్తల కోలాహలం, పసుపు జెండా రెపరెపలతో మహానాడు కన్నుల పండుగగా జరిగింది. కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ని కడప ఎమ్మెల్యే మాదవి రెడ్డి ని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుని ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగెశ్వరెడ్డి ని మహానాడు ప్రాంగణంలో కలిసిన ఒంగోలు పార్లమెంట్ టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 5న ఎద్దుల బండలాగుడు పోటీలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురంలో రాచూరి పెద్దమ్మతల్లి ఉత్సవాల సందర్భంగా జూన్ 5వతేది గురువారం ఉదయం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కాపునాయుడుల అధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు పోటీలను కనిగిరి మాజీ శాసనసభ్యులు, కాపు నేత కదిరిబాబు రావు ప్రారంభిస్తారని నిర్వాహకులు తెలిపారు. గెలుపొందిన ఎద్దులజతకు మొదటి బహుమతి డాక్టర్స్ ఫార్మసీ అధినేత, యం.డి డాక్టర్ తులా బందుల చలమయ్యనాయుడు 1,00,116 రూపాయలు,రెండవ బహుమతి మారాసుల రోశయ్య జ్ఞాపకార్ధం కుమారులు 75,116 రూపాయలు, మూడవ బహుమతి శ్రీకృష్ణ మోటార్స్, శ్రీకృష్ణ గ్రూప్స్ యం.డి తిరుమలశెట్టి కిరణ్ కుమార్ నాయుడు 50,116 రూపాయలు, నాలుగవ బహుమతి ప్రముఖ రియల్టర్ ఆకుపాటి రమణయ్య 30,116 రూపాయలు, ఐదవ బహుమతి మన్నేపల్లి వెంకటనరసయ్య జ్ఞాపకార్ధం కుమారులు 20,116 రూపాయలు, ఆరవ బహుమతి బోయిన మాలకొండయ్య జ్ఞాపకార్ధం కుమారుడు బోయినరాయుడు 15,000 రూపాయలు, ఏడవ బహుమతి తోట ఆదిలక్ష్మమ్మ జ్ఞాపకార్ధం కుమారుడు తోట అశోక్ నాయుడు 10,000 రూపాయలు, కన్సోలేషన్ బహుమతులు మన్నేపల్లి వెంకట రావు జ్ఞాపకార్ధం కుమారులు అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు.ఎద్దుల బండలాగుడు పోటీల సందర్భంగా మధ్యాహ్నం 12గంటలకు సంగిశెట్టి బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుపబడునని నిర్వాహకులు తెలిపారు. పోటీలలో పాల్గొనదలచిన ఎద్దుల యజమానులు తమ పేర్లను జూన్ నెల 4వతేది బుధవారం సాయంత్రం 6గంటలలోపు నమోదు చేయించుకోవాలని ఫోన్ నెంబర్లు 9010555511, 9703706530, 9985330414, 9440224 770, 944071 7369 సంప్రదించగలరని తెలిపారు.

## మానవత్వం చాటుకున్న కరణం వెంకటేష్

**రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులను ఆస్పత్రికి చేర్చిన వైనం**



బాపట్ల సూర్యప్రతినిధి, మేజర్‌న్యూస్: వైసీపీ చీరాల నియోజకవర్గం ఇంచార్జి కరణం వెంకటేష్ మానవ త్వాన్ని చాటుకున్నారు. అద్దంకి నియోజ కవర్గం కొరిశపాడు మండలం మేదర మెట్ల జాతీయ రహదారిపై విజయవాడ నుంచి ఒంగోలు వెళ్తున్న కారు మేదరమెట్ల వద్ద జాతీయ రహదారి డివైడర్ ను ఢీ కొట్టడంతో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కారులో నలుగురు ఉండగా ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. అయితే ఆ సమయంలో అదే మార్గంలో ప్రయాణిస్తున్న చీరాల నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ ప్రమాద ఘటన చూసి వెంటనే స్పందించారు. రక్తపు మడుగులో ఉన్న క్షతగాత్రులను పరామర్శించి ప్రమాదం తీరను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే పోలీస్ శాఖ, నేషనల్ హైవే అధికారులకు, అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించి, గాయపడిన మహిళలను అత్యవసర చికిత్స కోసం హాస్పిటల్‌కు ఆయనే స్వయంగా తరలించే ఏర్పాట్లు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితులను ఆసుపత్రికి తరలించారు.దీంతో అక్కడ ప్రజలు అందరూ వైసీపీ నేత కరణం వెంకటేష్ స్పందించిన తీరుపై హర్షం వ్యక్తం చేశారు.

## వర్షంతో రైతులు హర్షం

**- సేద్యానికి సిద్ధమవుతున్న మండల రైతులు**

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలో రెండు రోజులుగా కురిసిన వర్షాలకు మండలంలోని మెట్ట ప్రాంత గ్రామాల భూములు నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని భూములు దుక్కులు దున్నుకునేందుకు వీలు కలిగే పదునెక్కడంతో రైతులంతా షేర్వానీకి సిద్ధమవుతు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మెట్ల ప్రాంతంలోని బీడు భూములను నాగలితో దుక్కులు దున్నుకునేందుకు సామాన్యత్వం కొందరైతే జీలుగలు, జనుము, పచ్చి రొట్టె ఎరువుల కోసం చల్లుకుంటున్నారు. మరికొందరు సాగుచేసుకునే లోగా మినుము పెసర వంటి పప్పు దినుసు పంటలను సాగు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచితంగా మినుములు, పెసలు, జీలుగలు, పిల్లి పెసర్లు ఉచితంగా ఇచ్చి రైతులను ఆదుకోవాలని మండల రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సూర్య
www.suryaa.com






## విరబూసిన మే పుష్పాలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం సూరేపల్లి శివారు వేమవరం గ్రామం లో "మే పుష్పాలు"లు గురువారం విరగబూశాయి.గ్రామానికి చెందిన దేవాలయ ప్రధాన అర్చకులు ధారా నారాయణమూర్తి గృహం నందలి పెరటి తోటలో మే నెలలో పూసె అరుదైన పుష్పాలు విరగ బూశాయి.గత ఏడాది జూన్ నెలలో పూసిన ఈ పుష్పాలు ప్రస్తుతం వాతావరణ పరిస్తితులు అనుకూలించటం వల్ల మే నెలలోనే పూశాయి.ఈ పుష్పాలు చూపరులను ఆకర్షిస్తు, అబ్బుర పరుస్తున్నాయి.

## ఎమ్మెల్యేతో మండల నాయకులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కడపలో జరిగుతున్న మహానాడు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులు నక్కల వెంకట స్వామి,యూనిట్ ఇంచార్జి మాడా శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ షేక్ బాజి,నక్కల అయ్యప్పలు పాల్గొన్నారు. విరామ సమయంలో స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజును కలిశారు.

## లోకేష్‌ను కలసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



బాపట్ల, మేజర్‌న్యూస్: కడపలో జరుగుతోన్న మహానాడు కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే, కడప మహానాడు నిర్వహణ కమిటీ మెంబర్ వేగేశన నరేంద్ర వర్మ రాజు గురువారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ను కరచాలనం చేస్తూ పలకరించారు. అనంతరం బాపట్ల నియోజకవర్గ రాజకీయ, అభివృద్ధి సమస్యలను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు.

# ఎమ్మెల్యే ఉగ్ర పిలుపు... పామూరు హోరు

❑ పువ్వాడి వెంకటేశ్వర్లు నేతృత్వంలో కడపకు భారీ తరలింపు





పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కడపలో గురువారం నిర్వహించిన మహానాడు బహిరంగ సభకు పామూరు మండల పరిధిలోని గ్రామాల నుంచి కార్యకర్తలు గల్లంతుగా తరలి వెళ్లారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపు మేరకు పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు నేతృత్వంలో మండలంలోని ప్రతీ గ్రామం నుంచి కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. వాహనాలపై పార్టీ జెండాలు రెపరెపలాడు తూ, నినాదాలతో ర్యాలీ సందడి చేసింది. మహిళలు, యువత, పార్టీ సీనియర్ నేతలు అందరూ కలసి పామూరును మహానాడు వేదికపై ప్రతినిధిగా నిలబె ట్టారు. కార్యకర్తల్లో కనిపించిన ఉత్సాహం, ఆత్మవిశ్వాసం పార్టీ భవిష్యత్తుపై నమ్మకాన్ని కలిగించిందని పువ్వాడి వెంకటేశ్వర్లు అభిప్రాయపడ్డారు. కోటపాటి జనార్దన్ రావు, పువ్వాడి వెంకటేశ్వర్లు యారవ శ్రీని వాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్) బొల్లా నరసింహారావు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, మార్నేని రామకృష్ణ, సయ్యద్ అమీర్ బాబు, షేక్ గౌస్ బాషా, షేక్ హాజీ గౌస్, దారపనేని కొండబాబు, ఇర్రి కోటిరెడ్డి, గోళ్ళ వెంకటేశ్వర్లు, పందిటి హరీష్, కల్లూరి తిరుపతయ్య, వింజం మధుబాబు మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు.

# కడప అమీన్‌పీర్ దర్గాను సందర్శించిన గొట్టిపాటి లక్ష్మి దంపతులు













దర్శి, మేజర్‌న్యూస్: ప్రసిద్ధి గాంచిన కడప నగరంలోని అమీన్ పీర్(పెద్దదర్గా) ను దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ టిడిపి నాయకులతో కలిసి ఆయన దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత లక్ష్మి దంపతులకు దర్గా నిర్వాహకులు ముస్లిం సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. దర్గా చారిత్రక, సాంస్కృతిక విశిష్టతను వివరించారు. అనంతరం దర్గా సాంప్రదా యం పాటిస్తూ డాక్టర్ సాగర్ కు తలపాగా చుట్టి సత్కరించారు. అనంతరం పెద్ద దర్గాలోని హజరత్ పీరుల్లామాలిక్ సాహెబ్ మజార్‌ను దర్శించుకుని చాదర్ సమర్పించి దర్గా పీఠాధిపతి ఆరిఫుల్లా హుస్సేనీ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి దంపతులు మాట్లాడుతూ పెద్దదర్గాను సందర్శించడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. అక్కడి ప్రశాంత, ఆధ్యాత్మిక వాతావరణం తనను ఎంతో ఆకట్టుకుందన్నారు కడపలో తొలిసారి నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మహానాడు కనీవినీ ఎరుగని రీతిలో విజ యవంతం కావడం పట్ల చాలా ఆనందం గా ఉందన్నారు. రాష్ట్రం మొత్తం సుభిక్షం గా ఉండాలని, చంద్రబాబు సారథ్యంలో అన్నిప్రాంతాలు సర్వతోముఖాభివృద్ధిక చెందాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ పవిత్ర స్థలం ఐక్యతకు, సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని... రాష్ట్ర ప్రజలం దరూ శాంతి, సౌభ్రాతృత్వంతో జీవించా లని ప్రార్థించినట్లు డాక్టర్ లక్ష్మి దంపతులు తెలిపారు.

# 31 నుంచి రాచూరి పెద్దమ్మతల్లి తిరునాళ్ళ





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలోని వడియరాజుల నగర్ నందు వెల సిన భక్తులు అత్యంత భక్తిశ్రద్ధ లతో పూజించే ప్రతి మూడు సంవత్సరాలకు నిర్వహించే మహిమాన్వితమైన శ్రీరాచూరి పెద్దమ్మతల్లి తిరుణాళ్ళ మహోత్సవాలు ఈనెల 31వ తేది శనివారం నుండి జూన్ 5వతేది గురువారం వరకు అత్యంత వైభవంగా విశేషపూ జలు నిర్వహించనున్నట్లు దేవస్థానం కమిటీ ప్రతినిధులు నిర్వాహకులు తెలిపారు. ఈ సం దర్భంగా శనివారం ఉదయం శ్రీవెంకటేశ్వర స్వామి జలధి ఉత్సవం పూజ పొంగళ్ళు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేయనున్నట్లు రెండవరోజు ఆదివారం అంకాలమ్మ దేవస్థానం నందు మైలకప్పిర, జలధి ఉత్సవం మూడవరో జు సోమవారం శ్రీ గుర్రప్పస్వామికి పూజలు నాలుగవరోజు మంగళవారం అమ్మవారు పుట్టబంగారంకు పోవుట,పుట్టబంగారం తీసుకువచ్చుట అనంతరం ఘటము తీసుకువచ్చుట రాత్రికి అమ్మ వారిని జలధి ఉత్సవంకు తీసుకుపోయి తెల్లవారుజామున అమ్మ వారిని తీసుకువచ్చి సింహాసనం మీద కూర్చో బెట్టుట అదేవిధంగా నాలుగవ రోజు బుధవారం ఉదయం చౌడమ్మవారి పసుపు కుంకుమ తీసుకువచ్చుట మధ్యాహ్నం 3గంటల నుండి పెద్దమ్మతల్లి గ్రామోత్సవం అత్యంత వైభవంగా కళాకారుల నాట్యాలు విచిత్ర వేషధారణలు కనకతప్పెట్లు డప్పులశబ్దాలు పాటకచేరి సాంస్కృతిక కార్యక్రమాలతో పట్టణంలో పురవీధుల్లో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా చివరిరోజు గురువారం అమ్మవారికి పొంగళ్ళు గండదీ పాలు పూజాకార్యక్రమం నిర్వహించనున్నట్లు ఉదయం 9గంటల నుండి కాపునాయుడుల అధ్వర్యంలో ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు మధ్యాహ్నం 3గంటల నుండి రెడ్ల అధ్వర్యంలో గుర్రము కమ్మనాయుళ్ల అధ్వర్యంలో మొదటి పూసలబండి,రెడ్ల రెండవ పూసల బండి,యాదవుల మూడవ పూసలబండితో ఊరేగింపు జరుగునని ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ అర్చకులు గురుకేశవాచారి అధ్వర్యంలో పూజలు అభిషేకం తీర్థప్రసాదాలు వితరణ చేయనున్నట్లు ప్రతిరోజూ ఉభయదాతలచే అన్నదానం అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని కావున మండల పరిసర మండలాల ప్రజలు భక్తులు పెద్దమ్మతల్లిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించి ఉత్సవాలు విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలిపారు.

## బాలోత్సవంలో పాల్గొనండి

దర్శి, మేజర్‌న్యూస్: బాల, బాలికలకు విజ్ఞానం, వినోదం, మానసిక వికాసమే లక్ష్యంగా దరిశి సుందరయ్య భవన్ ఈనెల 30, 31, జూన్ 1వ తేదీలలో దరిశి బాలోత్సవం నిర్వహిస్తున్నామని చిల్డ్రన్స్ క్లబ్ నాయకులు కె.వి పిచ్చయ్య, కంఠ ఆదినారాయణ, ఉప్పుటూరి నాగరాజు తెలిపారు. ఈ క్యాంపులో 6 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల లోపు బాలలకు శారిరక దృఢత్వం , మానసిక వికాసం, సైన్స్ పట్ల అవగాహన, వినోదం, దేశభక్తి కల్పించడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా బాలోత్సవం నిర్వహించడం జరుగుతుందని, నిపుణులైన చిల్డ్రన్స్ క్లబ్ రాష్ట్ర నాయకులు రిసోర్స్ పర్సన్స్‌చే శిక్షణ ఇస్తున్నామని, ప్రవేశం అందరికీ ఉచితమే అని ట్రైనింగ్ లో పేపర్ క్రాఫ్టింగ్స్, దేశభక్తి గీతాలు, డ్రాయింగ్, పన్ని గేమ్స్, పన్ని మ్యాథ్స్, మ్యాథ్స్ ఫన్డ మెట్టల్స్, నీతి కథలు, ఆటలు, సైన్స్ మ్యాజిక్ షోలు, డ్యాన్స్ తదితర అంశాలు నేర్పించడం, చేయించడం జరుగుతుందని తెలిపారు. దరిశి ప్రాంతాలలో ఉన్న 6 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల లోపు బాల, బాలికలు హాజరు కావలెను.



## మహానాడులో మంత్రి స్వామిని కలసిన హాజీగౌస్

పామూరు, మేజర్‌న్యూస్: కడపలో నిర్వహించిన టీడీపీ మహానాడులో ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ హాజీ గౌస్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామిని కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ముస్లిం మైనారిటీ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, విద్యా, ఆరోగ్య రంగాల్లో ఎదురవుతున్న సమస్యలపై హాజీ గౌస్ మంత్రికి వివరించారు. ముస్లిం యువతకు ఉపాధి అవకాశాలు, విద్యా స్కాలర్‌షిప్లు వంటి అంశాలపై హాజీ గౌస్ వివరించారు. వాటిపై సానుకూలంగా స్పందించిన మంత్రి, ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని తెలిపారు.

# మహానాడు బహిరంగసభకు తరలిన టిడిపి శ్రేణులు




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం అత్యంత ప్రతిష్టాత్మకంగా కడప మహానాడు సందర్భంగా గురువారం జరిగిన భారీ బహిరంగ మహాసభకు మండలంలోని పలు గ్రామాల నుండి టిడిపి శ్రేణులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నాయకత్వంలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పెద్దఎత్తున కడప బహిరంగ సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా కోవిలంపాడు, ఆర్.కె.పల్లె గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కోవిలంపాడు పంచాయతీ టిడిపి అధ్యక్షుడు అమడసాని బాలకేశవరెడ్డి, ఆర్.కె.పల్లె నాయకులు చావా సుబ్బయ్య అధ్వర్యంలో మిట్టపాలెం గ్రామంలోని నందమూరి తారక రామారావు విగ్రహం నుండి ర్యాలీగా తెలుగుదేశం జెండాలు చేత బూని జై తెలుగుదేశం చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ పలు వాహనాల్లో కడప మహానాడు బహిరంగ సభకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కోవిలంపాడు, రెడ్డిగారికొత్తపల్లె పంచాయతీలకు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన దంపతులకు కరణం వెంకటేష్ శుభాకాంక్షలు



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ మండలం కావూరివారి పాలెం పంచాయతీలో వైసీపీ నాయకులు పిట్టు నాగిరెడ్డి కుమారుడు పవన్ రెడ్డి- మహాలక్ష్మిల వివాహం వేడుక ఇటీవల వైభంగా జరిగింది. ఈ సందర్భంగా వైసీపీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు గురువారం కావూరివారిపాలెంలోని వారి నివాసానికి చేరుకొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కావూరి రమణారెడ్డి, గవిని శ్రీనివాసరావు, బుర్ల సాంబశివరావు,శ్రీనివాసరెడ్డి, సువార్త, తాళ్ల రాంబాబు, జయరావ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆకుపాటితో ప్రముఖులు భేటీ



పామూరు, మేజర్‌న్యూస్:పట్టణంలోని ఆకుపాటి క్యాంపు కార్యాలయంలో కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రకాశం జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్‌ను జరుగుమల్లి ఎంపీపీ బెల్లం సత్యం, మాజీ జిల్లా పశు సంవర్ధక శాఖ అధ్యక్షులు కుప్పరంగా సాయి, మద్దిపాడు మాజీ ఎంపీపీ అప్పల కుమారస్వామి, యువ నాయకుడు నసీర్ తదితరులు హాజరయ్యారు. సభ అనంతరం పాల్గొన్న నాయకులు ఆకుపాటి వెంకటేష్ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు. ఆయన సుదీర్ఘ అనుభవం, ప్రజలపై ఉన్న మమకారంతో పార్టీకి మరింత బలం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు.

## 413 పొగాకు బేళ్లు అమ్మకాలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని టంగుటూరు పొగాకు బోర్డులో గురువారం జరిగిన పొగాకు వేలంలో 413 పొగాకు బేళ్లు అమ్మకాలు జరిగినట్లు వేలం నిర్వాహణాధికారి ఏ.శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని మల్లవరపాడు, శివపురం, గోర్లమిట్ట, మట్టిపాడు గ్రామాల నుండి పొగాకు రైతులు 646 పొగాకు బేళ్ళు వేలంకు తీసుకొని రాగా అందులో 413 పొగాకు బేళ్ళు కొనుగోలు జరిగినట్లు ఆయన తెలిపారు. మిగతాబేళ్లు తిరస్కరించినట్లు తెలిపారు. అత్యధిక ధర రూ.280లు, అత్యల్ప ధర రూ.200లు పలికినట్లు ఏఎస్ఓ శ్రీనివాసరావు తెలిపారు.

## సినిమా థియేటర్లలో రెవెన్యూ అధికారుల ఆకస్మిక దాడులు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలలో సినిమా హాళ్లలో రెవిన్యూ అధికారులు ఆకస్మిక దాడులు జరిపారు. శాంతి, మోహన్, సురేష్ మహల్స్‌తో పాటు ఈపురుపాలెం థియేటర్లలోని క్యాంటిన్‌లో విక్రయిస్తున్న ఆహార పదార్థాలు, కూల్ డ్రింక్స్ ధరలపై అధికారులు ఆరా తీశారు. థియేటర్ల లైసెన్స్, సెఫ్టీ మెజర్స్, మరుగుదోడ్ల క్షుణ్ణంగా పరిశీలించి థియేటర్లో యజమానులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించని థియేటర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. థియేటర్లో అమ్మే ఆహార పదార్థాలు అధిక ధరలకు విక్రయించరాదన్నారు. అదేవిధంగా అన్ని అనుమతులతో కూడిన పత్రాలను విధిగా కలిగి ఉండి.. థియేటర్లలో పరిశుభ్రతను పాటించాలని ఆర్డీవో హెచ్చరించారు. కార్యక్రమంలో తహసిల్దార్ గోపికృష్ణ, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## చింతలపాలెంలో గత నాలుగు రోజుల నుంచి నీటి కష్టాలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చింతలపాలెం గ్రామంలో గురువారం సుమారు 12 గంటల సమయంలో మూడు శాఖల అధికారులు మాత్రమే ఉన్నారు. మిగిలిన శాఖ అధికారులు జంప్ అయ్యారు. అందులో విఆర్ఓ ఆ గ్రామంలో ఎమ్మార్వో రేషన్ షాప్‌కు వస్తే వెళ్ళినట్టు పంచాయతీ కార్యదర్శి కిషోర్ తెలిపారు మిగిలిన శాఖాధికారులు బయోమెట్రిక్ వేసి జంప్ అయినట్టు సమాచారం. అయితే ఈ గ్రామంలో నాలుగు రోజుల నుంచి మంచినీటి కష్టాలు ప్రారంభమైనట్టు స్థానికులు చెబుతున్నారు ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా విద్యుత్ అంతరాయం వలన నీరు గ్రామంలో రాకపోవడం వాస్తవని ఆయన తేల్చి చెప్పారు. అయినప్పటికీ ఎంపీడీవో ఈ గ్రామంలో తాగునీటి నాలుగు రోజుల నుంచి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోకపోవడం విడ్డూరమే.

# జూన్ 5న 'ఛలో విజయవాడ'ను జయప్రదం చేయాలి: కిరణ్ కుమార్‌రెడ్డి

### ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర మూడో కౌన్సిల్ సమావేశ పోస్టర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: జూన్ 5వ తేదీన విజయవాడలో తలపెట్టిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ మూడో సమావేశానికి అత్యధిక సంఖ్యలో ఉద్యోగులు తరలిరావాలని జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్‌రెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం ఒంగోలులోని సంఘ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ ప్రస్తుతం ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న 14 ప్రధాన డిమాండ్ల సాధనకు కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాబట్టి ప్రతి ఒక్క ఉద్యోగి కౌన్సిల్ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. 5వ తేదీ ఉదయం 6 గంటలకు ప్రకాశం భవన్ నుండి విజయవాడకు ఉద్యోగస్తుల కొరకు బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వరకుమార్, పట్టణ అధ్యక్షుడు మోటా శ్రీనివాసరావు, ట్రెజరర్ యేసు రత్నం, తాలూకా అధ్యక్షుడు సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు రామ్మోహన్, ఈదర శ్రీనివాసరావు, శ్రీనివాసులు, చంద్రశేఖర్, చెంచారావు, అంకబాబు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ద్వారా గ్రామాల అభివృద్ధి



పంగులూరు, మేజర్‌న్యూస్: గ్రామ స్వరాజ్యం స్థాపన కోసమే ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తుందని, మౌలిక వసతులు మెరుగుపరచడం ద్వారా గ్రామాల అభివృద్ధి చెందుతాయని పంగులూరు ఎంపీడీవో కె స్వరూప రాణి అన్నారు. జె.పంగులూరు మండల పరిధిలోని కోటపాడు, కొండమూరు, కొండమంజులూరు, రామకూరు గ్రామ పంచాయతీల నందు లిస్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలి గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త బి పొడి చెత్త వేరు చేసే విధానం గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పీఎం సూర్య ఘర్ ద్వారా కలిగే లాభాల గురించి వివరించారు. యోగ ఆంధ్ర గురించి అవగాహన కల్పించారు . కొండమూరు నందు జరిగిన గ్రామసభలలో గ్రామ సర్పంచ్ బండి శివకుమారి, కోటపాడు సర్పంచ్ జి నారాయణమ్మ, ఎంపీడీవో కె.స్వరూపరాణి పాల్గొన్నారు. కొండమంజులూరు, రామకూరు నందు జరిగిన గ్రామసభలలో డిప్యూటీ యం.పి.డి.ఓ., కె.సుమంత్ రామకూరు సర్పంచ్ కొత్తపల్లి సుజాత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత గ్రామ పంచాయితీ కార్యదర్శులు, వెలుగు సిబ్బంది,, సచివాలయం సిబ్బంది, ఆశ, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలు మూత... పట్టించుకోని ఐసిడిఎస్ అధికారులు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అంగన్వాడి కేంద్రంలో మౌలిక సదుపాయాలతో ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తుంటే వాటిని మెరుగుపరుచుకునేందుకు చేతకాక అధికారులు పర్యవేక్షణ లోపంతో అంగన్వాడి కేంద్రాలు మూతపడే పరిస్థితి నెలకొంది ఇందుకు ఉదాహరణకు గురువారం జరుగుమల్లి సెక్టార్ పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రాలు వావిలేటిపాడు గ్రామంలో ఉన్న రెండో కేంద్రాలు మతపడ్డాయి చింతలపాలెం లో కూడా రెండు కేంద్రాలు మూతపడ్డాయి. జరుగుమల్లిలో చింతలపాలెంలో మధ్యాహ్నం భోజనానికి బ్రేక్ పడింది కేంద్రాల్లో పిల్లలు లేరు, మధ్యాహ్నం భోజనం వండలేదు, ఆయాలు మాత్రమే కేంద్రాల వద్ద ఉన్నారు. కేంద్రాల్లో పిల్లలు లేనప్పుడు ప్రభుత్వం కేంద్రాలుకు పంపిస్తున్న ఈ కోడిగుడ్లు ఏమవుతున్నాయో పక్కదారికి పోతున్నాయో విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. అయితే కేంద్రాలపై సెక్టార్ సూపర్వైజర్ తనిఖీలు తూతూ మంత్రంగా చేయడంతో కేంద్రాల్లో నిర్వాహకులు ఆటలు సాగుతున్నాయి. ఈ విషయంపై ఐసీడీఎస్ సిడిపిఓ కే.మల్లేశ్వరి వివరణ త్వరగా కేంద్రాలు తెరవకుండా ఇష్టారాజ్యంగా కార్యకర్తలు ఆయాలు పనితీరు సక్రమంగా లేదని వాటితో పాటు సూపర్వైజర్ల పర్యవేక్షణ లోపాలు ఉన్నట్టు సిడిపిఓ మరోసారి గుర్తు చేశారు. ఈ విషయాన్ని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ జిల్లా అధికారి దృష్టికి తీసుకుని వెళ్తామని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

## పెద్దింటమ్మ తల్లికి విశేష పూజలు




కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం గ్రామదేవత శ్రీ పెద్దింటమ్మ తల్లి కొలుపులలో బాగంగా ఆలయ పూజారి బృందావనం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు.మంతెన హరినాధరాజు, పెనుమెత్స కృష్ణంరాజు దంపతులు పూజా కార్యక్రమాలలో పాల్గొనగా గణపతిపూజ, మండపారాధన, విస్వక్షేనా పూజ,పుణ్యాహవాచన,అమ్మవారికి అష్టోత్తర పూజలు చేశారు. భక్తులకు ప్రసాదంను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెనుమెత్స సత్యనారాయణ రాజు,కళ్లెపల్లి వెంకటేశ్వరరాజు,పెనుమెత్స బాపిరాజు, పార్వతమ్మ,తుమ్మల శ్రీనివాసరావు, అల్లురయ్య, తునుగుంట్ల లలిత బాబు,రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక, శారీరక రుగ్మతులు దూరం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: యోగా తో మానసిక ,శారీరక యుగ్మతలను రూపుమాపవచ్చని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు.మండల కేంద్రం కర్లపాలెం పి కె ఆర్ ఎస్టేట్ లో మండల స్థాయిలో 5 రోజుల పాటు సచివాలయ సిబ్బందికి ఇచ్చే యోగా శిక్షణ కార్యక్రమంను ప్రార్ధన తో ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మన దేశంలో పాటు విదేశాలలో కూడా యోగా ప్రాచుర్యం పొందిందన్నారు.శిక్షణ పొందిన సచివాలయ సిబ్బంది గ్రామాలలో ప్రజలకు నేర్పించాల్సి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో యోగ మాస్టర్ ట్రైనర్స్ డాక్టర్ సిద్దార్ధ ,శైలజ,శ్రీకాంత్ ,సుబ్రహ్మణ్యం, పుష్పాలత,దీప్తి ,సౌజన్య తదితరులు పాల్గొన్నారు

## జనార్ధన్ కుటుంబాన్ని పరామర్శించిన పాపారావు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం ఐలాండ్ సెంటర్లో గల ప్రముఖ పారిశ్రామికవేత్త చెన్ను జనార్ధన్ తండ్రి జయరావు బుధవారం స్వర్గస్తులైన్నారు. వారి కుటుంబ సభ్యులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ , జనసేన పార్టీ నాయకులు చిలకలపూడి పాపారావు పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ, మండల ఉపాధ్యక్షులు చిలకల సురేంద్రబాబు, దమ్మన వారిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు మాడసాని బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలనాథ స్వామి దేవస్థానానికి ఉత్సవ విగ్రహాలు బహుకరణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూరివారిపల్లె సమీపంలోని తిరుమలకొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథస్వామి దేవస్థానంనకు జినుగువారిపల్లె గ్రామానికి చెందిన పత్తిజయమ్మ జేష్ఠమాసం సందర్భంగా శ్రీదేవి భూదేవి తిరుమలనాథస్వామి ఉత్సవ విగ్రహాలను స్వామివారి సేవకులు పత్తిరామ్మూర్తికి అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యలూరివారిపల్లె, జినుగువారిపల్లె గ్రామాలకు పలువురు పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# నాగార్జునుడి హయాంలో విరాజిల్లిన బౌద్ధమతం



కర్లపాలెం, మేజర్‌న్యూస్. ఆచార్య నాగార్జునుడి హయాంలో బౌద్ధమతం విరాజిల్లిందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. ఆచార్య నాగార్జునుడి జన్మస్థలమైన బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల సంస్థ ఏర్పాటు చేసిన ఆచార్య నాగార్జునుడి విగ్రహాన్ని కలెక్టర్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వెంకట మురళి మాట్లాడుతూ ఆచార్య నాగార్జునుడి శూన్య వాదంతో భారత్ ఐన్ స్టైన్ గా చరిత్రలో నిలిచిపోయారని కలెక్టర్ తెలిపారు. భారత దేశంలో రెండవ బుద్ధుడుగా ప్రాచుర్యం పొందారని, స్రృహలేఖ, రత్నావళి వంటి కావ్యాలను రాసిన గొప్ప వ్యక్తిగా అభివర్ణించారు. ప్రపంచ తత్వవేత్తగా ఎదిగి సమాజానికి మార్గ నిర్దేశించేశారని వివరించారు. నాగార్జునుడు రెండు వేల సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలోనే జన్మించారని చరిత్రను గుర్తు చేశారు. నాగార్జునుడి కావ్యాలను శాత వాహన చక్రవర్తి ప్రాచుర్యంలోకి తెచ్చారన్నారు. ఆనాటి సంస్కృతిని, సంప్రదాయాలను ప్రజలు విస్మరించరాదన్నారు. నాగార్జునుడి పేరుతోనే నాగార్జునసాగర్ డ్యాం ని కేంద్ర ప్రభుత్వం నిర్మించిందన్నారు. ఆయన జన్మించిన గ్రామాల్లోని ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గ్రామస్తులకు గొప్ప భాగ్యమన్నారు.ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్డీవో లవన్న, డిపిఓ ప్రభాకర్ రావు, ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు, తహసిల్దార్ సుందరమ్మ, ఎంఈఓ విజయశ్రీ, కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, సభ్యులు జీవి గురజాల శ్రీనివాసరావు, కె.నరసింహారావు, కరణం రవీంద్ర, లక్కాకుల వెంకటరావు, కేశవులు, సూరిబాబు తోపాటు గ్రామ సర్పంచ్ నాదెండ్ల భాను ప్రసాద్, ఉపసర్పంచ్ ఇక్కుర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల బకాయిలు విడుదల చేయాలి




నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు 2025 సంవత్సరంలో మండలంలో ఏప్రిల్, మే, రెండు నెలలు పనులు మొదలుపెట్టి చేస్తున్నప్పటికీ మేనెలలో మొదటివారం మాత్రమే చేసిన పనులకు వేతనాలు బ్యాంకులలో జమ అయ్యాయని అప్పటినుండి ఇప్పటివరకు సుమారు 50 రోజులు పైగా పనులు చేసిన కూలీలకు ఇంతవరకు రోజువారి వేతనాలు బ్యాంకులలో జమ కాలేదని పనిచేసిన కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలకు గ్రామాలలో ఉపాధి పనులు లేనప్పుడు ఇతర ప్రాంతాలకు పనుల కోసం వలస వెళ్లకుండా తమ గ్రామంలోని పని కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక రకాలైన పనులను గుర్తించి కల్పిస్తుంది. దీనిలో భాగంగా నిజాంపట్నం మండలంలో ఉపాధి హామీ పనులు మొదలుపెట్టి రెండు నెలలు గడుస్తున్నప్పటికీ వేతనాలు ఇంతవరకు బ్యాంకులో జమ కాలేదన్నారు. ఏ రోజుకు ఆరోజు కూలి పని చేసి కుటుంబ పోషించుకునే పరిస్థితి ఉన్న అనేక కుటుంబాల వారికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు వాపోతున్నారు.

**వివరణ:** ఈ విషయంపై ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి ని వివరణ అడగగా ఉపాధి హామీ పథకం పనులు చేసిన వేతనాలు ఇంతవరకు జమ కావకపోవడం వాస్తవమేనని అవి మా దగ్గర పెండింగ్ లేవని పని చేసిన దినాలు ఏరోజుకారోజు పై అధికారులకు పంపిస్తున్నామని ప్రభుత్వం నుండి వేతనాలు మంజూరు కావాలని ఆమె చెప్పారు. అయితే నాకు వచ్చిన సమాచారం మేరకు వచ్చే నెల మొదటి వారంలోనే వేదనాలు బ్యాంకులో జమ అవుతాయని ఆమె తెలిపారు.

## మహానాడుకు తరలిన నాయకులు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కడపలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మూడవరోజు మహానాడు ప్రోగ్రాంకు కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని 23 పంచాయితీల నుండి తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు స్వర్గీయ నటసార్వభౌముడు సినీ రంగానికి ఉన్న తెచ్చిన ధీరుడు తెలుగు మగధీరుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు పుట్టినరోజును అంగరంగ వైభవంగా జరుగుతున్న మహానాడు బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లారు. పసుపు దండు పండుగకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ఉరకలు వేయంగా కనిగిరిలో కార్యకర్తలు కదం తొక్కారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తెలుగు జాతి ఘనకీర్తి ని విశ్వ వ్యాప్తంగా తెలియజేసిన ఘనుడు ఆంధ్రుల అభిమాన ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అని కొనియాడారు. బడుగుల బంధువు పేదల పాలిట పెన్నిధి కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి కనిగిరి నియోజక వర్గ ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. నడికుడి శ్రీ కాళహస్తి రైల్వే లైన్ త్వరిత గతిన పనులు జరుగుతున్నాయని బైపాస్ రోడ్డు పూర్తి అయ్యిందనీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. రిలెయిన్స్ బయో గ్యాస్ కంపెనీల వలన నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించటం తోపాటు రైతులకు అధిక (30000వేల వరకు)కౌలు వస్తుందని కనిగిరి నియోజక వర్గంలో ట్రిబుల్ ఐ టీ ఏర్పాటు చేసి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్నారన్నారు. గతంలో పొగాకు బోర్డు షిప్ యార్డ్ మోపాడు రిజర్వాయర్ అలవలపాడు బ్రిడ్జి ఆదర్శ పాఠశాల ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతి రెడ్డితోపాటు బ్రహ్మం గౌడ్, కొండెపోగు రాబర్ట్, కూడలి దశరథ, ఉప్పుటూరి గుంటేయ్య, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఒంటిమిట్టలో గొట్టిపాటి లక్ష్మి దంపతులు పూజలు

దర్శి, మేజర్‌న్యూస్: కడపలోని పలు దేవాలయాల్లో దరిశి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ కడియం దంపతులు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒంటిమిట్ట దేవస్థానంలో సీతా



రామ స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అదేవిధంగా కడపలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తొలిగడపలో ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితులు డాక్టర్ లక్ష్మీ దంపతులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాల మేరకు పనులను పూర్తి చేయాలి



నగరం, మేజర్ న్యూస్ : గ్రామాల్లోని ప్రజల అవసరాలు గుర్తించి ఆ పనులను పూర్తి చేసేందుకు గ్రామ పంచాయితీలు చొరవ చూపాలని, అవసరమైతే మండల ప్రజా పరిషత్‌ల సాధారణ నిధుల నుంచి నిధులను సమకూరుస్తామని ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఈదుపల్లి, మీసాలవారిపాలెం, తాడివాకవారిపాలెం గ్రామ పంచాయితీల్లో అవగాహన సభలు నిర్వహించారు. ప్రజా క్షేమం దృష్ట్యా ఎలాంటి అవరోధాలకు తావులేకుండా, ప్రతి ఒక్కరూ గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళిత యువకులపై దాడి చేసిన సిఐలను అరెస్టు చేయాలి : నీలం



ఒంగోలు, మేజర్‌న్యూస్: తెనాలిలో దళిత యువకులపై నడిరోడ్డుపై తాలిబన్ తరహా పోలీస్ దాడి జరిపించిన జనసేన రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్‌ను మంత్రివర్గం నుంచి తప్పించాలని, కిరాతక తెనాలి పోలీస్ ఇన్స్పెక్టర్లు రాముల నాయక్, రమేష్‌బాబులను అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. తెనాలిలో ఈనెల 24వ తేదీన ఐతా నగరకు చెందిన దళిత యువకులైన హైకోర్టు న్యాయవాది, మరో ఇద్దరు యువకులను తెనాలిలో జనసేన ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర మంత్రిగా ఉన్న నాదెండ్ల మనోహర్ కుట్రతో తెనాలి టూ టౌన్ 3 టౌన్ సిఐలు దళితులను భయప్రాంతులను చేయడానికి బహిరంగంగా తాళిబనుల పోలీస్ దాడి చేశారన్నారు. కొన్ని నెలల క్రితం తెనాలి ఐతా తర్వాత ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడానికి మంత్రి నాదెండ్ల మనోహర్ పోలీస్, మునిసిపల్ అధికారుల చేసిన కుట్రను దళితులు అడ్డుకున్నారన్నారు. ఈ క్రమంలో నాదెండ్ల మనోహర్ మూడు రోజుల పాటు జరిగిన దళితుల ఆందోళనలో ఓడిపోయి అంబేద్కర్ విగ్రహాన్ని కొత్తది ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ మూడు రోజుల ఆందోళనలో తెనాలి త్రీ టౌన్ టూ టౌన్ రాములు నాయక్, రమేష్ బాబులకు దళితుల మధ్య విభేదాలు వచ్చాయన్నారు. అవకాశం కోసం చూస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్ చిరంజీవి అనే ఐడి పార్టీ కానిస్టేబుల్ చేత దళిత యువకులను బెదిరించి డబ్బుల కోసం డిమాండ్ చేసి తప్పుడు ఫిర్యాదు చేశారన్నారు. ఈక్రమంలోనే రౌడీషీటర్ల పేర్లతో రెచ్చిపోయిన తెనాలి సిఐలు ఇద్దరు తెనాలి దళితులని భయప్రాంతులు చేయడానికి తాళిబనుల లాఠీలతో ఆటవిక దాడి చేశారన్నారు. గత ప్రభు త్వంలో చీరాలలో రోడ్డు మీద దళిత యువకుడు కిరణ్‌ను లాఠీలతో కొట్టి చంపిన చీరాల టూ టౌన్ ఎస్సై విజయ్‌కుమార్‌ను హత్యానేరంపై అరెస్టు చేశారన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తెనాలి దళిత యువతుల ఘటనపై జనసేన తాలిబన్ పోలీస్ దాడిని విచారణ జరిపించాలని తెనాలి టూ టౌన్ 3 టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు రాములు నాయక్, రమేష్‌బాబులను అరెస్టు చేయించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహం నుండి ఎమ్మార్పీఎస్, మాల సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కలెక్టరేట్ వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రావినూతల కోటి మాదిగ, మాల సంఘాల జేఏసీ నాయకులు కుళ్ళిబిల్లి అశోక్ బాబు, కొప్పోలు ఏడుకొండలు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు రఘురాం, వేసుపోగు మోజేష్, లిబరేషన్ కాంగ్రెస్ జిల్లా కన్వీనర్ చిరుతోటి శోభన్, యానాది సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయం

## నగర పంచాయతీ కమిషనర్ నారాయణరెడ్డి





పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా పట్టణ ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం, మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో నగర పంచాయతీ పరిధిలోని ఆక్రమణలను తొలగించడం జరుగుతుందని కమిషనర్ కే ఎల్ నారాయణ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం స్థానిక చిన్న బస్టాండ్, ఒంగోలు మెయిన్ రోడ్డు ఇరుప్రక్కల రోడ్డు, కాలువను ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను ఆయన దగ్గరుండి సిబ్బందిచే తొలగించారు. అలాగే మెయిన్ రోడ్ లోని కాలువలపై వేసిన పెద్దపెద్ద బండ రాళ్లను జెసిబి సహాయంతో తొలగించి సిబ్బందిచే కాలవలను శుభ్రం చేయించారు. చిన్న బస్ స్టాండు సర్కిల్‌ను ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను షాప్ యజమానులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తొలగించమని కోరడంతో జెసిపి సహాయం తో అక్రమ కట్టడాలను తొలగించడం జరిగిందన్నారు. తాసిల్దార్ కార్యాలయం వెళ్ళే రోడ్డు లో ఉన్న సాయి బాలాజీ మెడికల్ స్టోర్ యజమాని తన మెడికల్ స్టోర్ లు మిగిలిన వ్యర్థాలు, హానికర మెడికల్ వ్యర్థాలను రోడ్డుపై వేసినందున సాయి బాలాజీ మెడికల్ స్టోర్ యజమానికి మొదటి తప్పుక్రింద స్పాట్‌లోనే రూ.500ల జరిమాన విధించారు. ఇప్పటినుండి దుకాణం మరియు ఇంటి యజమాలు వారి దుకాణంలో లేదా ఇంటిలో మిగిలిన వ్యర్థాలను తడి చెత్త మరియు పొడి చెత్త కొరకు పురపాలక సంఘం వారు ఇచ్చిన డబ్బాల వేసి పురపాలక సంఘం వారి ఆటో లేదా ట్రాక్టర్ వారికి ఇవ్వాలని సూచించారు. అలా చేయని పక్షంలో వారిపై భారీ జరిమానా విధించడమే కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## మహానాడు చివరి సభలో మాజీ ఎంపీపీ సత్యనారాయణ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈ నెల 27, 28, 29 తేదీల్లో మహానాడు కార్యక్రమం చేపట్టినట్టు మాజీ ఎంపీపీ బెల్లం సత్యనారాయణ తెలిపారు. ఈ మహానాడు కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఈ మహానాడు కార్యక్రమం గురువారం బహిరంగ సభ కార్యక్రమం విజయవంతం చేపట్టినట్టు మాజీ ఎంపీపీ బెల్లం సత్యనారాయణ తెలిపారు. ఈ ప్రభుత్వం పేద ప్రజల కోసమే పనిచేస్తుందని ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు అందించడమే కర్తవ్యంగా పని చేస్తుందని మరోసారి గుర్తు చేశారు.

## కరేడు, అలగాయపాలెం గ్రామాల్లో
# వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్




ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు, అలగాయ పాలెం గ్రామాల్లో కెవికె సీనియర్ శాస్త్రవేత్త డా.జి.ప్రసాద్ బాబు అద్యక్షతన వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగ పంటలో చేపట్టవలసిన ఉత్తమ యాజమాన్య పద్దతుల గురించి వివ రించారు. సబ్ డివిజన్ అధికారిని అనసూయ మాట్లా డుతూ రైతులు అన్నదాత సుఖీభవ పథకం కోసం ఫార్మర్ రిజిస్ట్రీలో రిజిస్టర్ చేసుకోవాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలు, స్వయం సహాయ సంఘాల మహిళలు నమో డ్రోన్ డీడీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాది పొందాలన్నారు. కణ్ణన్ మాట్లాడుతూ అధిక గుడ్లను, మాంసాన్ని ఇచ్చే కోళ్ళ జాతులను తయారుచేశామని వాటిని రైతులు కోళ్ళ పరిశ్రమ పెట్టుకొని ఉపాధి పొందవచ్చని, వాణిజ్య సరళిలో గొర్రెలు, మేకలు, పొట్టేళ్ళ పెంపకం చేపట్టడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. మండల వ్యవసాయాధికారిణి తిరుమల జ్యోతి, రైతులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో ఖోఖో పోటీలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా శాఖ గ్రంథాలయంలో గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం పోటీలు నిర్వహించారు. విద్యార్థులతో ముందుగా నీతి కథలు, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు, విజ్ఞానదాయకమైన పుస్తకాలు చదివించి, వారిలో దాగివున్న సృజనాత్మక శక్తి వెలికి తీసే క్రమంలో వారికి ఖోఖో పోటీలు నిర్వహించారు. అనంతరం పిల్లలకు స్నాక్స్, డ్రింక్స్ అందజేశారు.




## మండవ మురళీకృష్ణకు శివం ఫౌండేషన్ ఆత్మీయ సత్కారం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన పారిశ్రామికవేత్త సామాజిక సేవకులు మండవ మురళీకృష్ణను ఒంగోలు సంతపేటలోని శివం ఫౌండేషన్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాశీనాయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి శాలువాకప్పి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ తాను శివం ఫౌండేషన్ పెట్టడంలో మండవ మురళీకృష్ణ తోడ్పాటు ఎంతో ఉందని, వారితో పాటు ఇంకా ఎంతోమంది శ్రేయోభిలాషులు శివం ఫౌండేషన్ ఎదుగుదలకు తోడ్పాటు అందించారన్నారు. అటువంటి మండవ మురళీకృష్ణ ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్‌గా ఎంపిక కావటం ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమాజానికి ఆయన అందిస్తున్న ఎన్నో సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా శివం నిత్య అన్నదాన వాహనం ద్వారా ఒంగోలు నగరంలోని 300 మంది పేదలకు అనాధలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, గుండ్ల కమ్మ సాహితీ సేవా సమాఖ్య అధ్యక్షులు మండవ సుబ్బారావు, చౌదరి, మన్నం శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయ ఖర్చులు తగ్గించి లాభాలు పొందాలి



పొదిలి, మేజర్‌న్యూస్: రైతులు వ్యవసాయ ఖర్చులు తగ్గించుకొని అధిక లాభాలు పొందాలని ఆత్మ పిడి విజయనిర్మల అన్నారు. గురువారం కృషి విజ్ఞాన కేంద్రం, రాష్ట్ర వ్యవ సాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం మండలంలోని ఆముదాలపల్లి గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం డిపిఎం సుభాషిణి, నూనె గింజల పరిశోధన సంస్థ శాస్త్ర వేత్త ప్రద్యుమ్న యాదవ్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త తూము వెంకటేశ్వర రెడ్డి, ఏపీ సీడ్స్ ఒంగోలు మేనేజర్ బుచ్చుమ్మ, మండల వ్యవసాయ అధికారి షేక్ జైనులాబ్దిన్, మండల ఉద్యానవన అధికారి డి సంధ్య, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి శేషమ్మ,గ్రామ సహాయకులు నర్మదా, ఆముదాల పల్లి గ్రామసర్పంచ్ శ్రీనివాసులు, రైతులు, ఇఫ్కో కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇండియా టీంకి ఎంపికైన శ్రీశాంత్‌కు సన్మానం



పెద్దదోర్నాల, మేజర్ న్యూస్: వచ్చే నెల 22న సౌత్ ఆఫ్రికా- కెన్యాలో జరగబోతున్న రోల్ బాల్ ఛాంపియన్షిప్ వరల్డ్ కప్ - 2025కి ఇండియాటీమ్ తరపున సెలెక్ట్ అయిన మోటాపర్తి. శ్రీశాంత్‌ను, కోచ్ శిల్పా వాగ్రేలను హైదరాబాద్‌లోని సిఆర్పి క్యాంప్ కార్యాలయంలో దోర్నాల ఎంపీపీ దంపతులు గుమ్మా పద్మజా యల్లేష్‌లు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రోల్‌బాల్ ఛాంపియన్షిప్ వరల్డ్ కప్-2025లో మంచి ప్రదర్శన కనబర్చాలని కోరుతూ 'ఆల్‌దిబెస్ట్' తెలియజేశారు.

## దూదేకుల చిన్న కాశయ్యను పరామర్శించిన అన్నా



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని 18వ వార్డ్ నందు దూదేకుల చిన్న కాశయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల కాలంలో హాస్పిటల్ శస్త్ర చికిత్స చేసుకొని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ సమనవ్యకర్త అన్నా రాంబాబు చిన్న కాశయ్యని పరామర్శించారు.

సూర్య
www.suryaa.com




## మహానాడుకు తరలివెళ్లిన పార్టీ శ్రేణులు



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: ఎర్రగొండపాలెం నియోజకవర్గం పెద్ద దోర్నాల మండలం నుంచి పెద్ద సంఖ్యలో ఎంతో ఉత్సాహంగా మహానాడుకి టీడీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు నాయకత్వంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఏరువా మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా పసుపు శ్రేణులు తరలివెళ్లాయి. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మహానాడు కడప గడ్డపై నిర్వహించడం ఒక చారిత్రాత్మక ఘట్టమని ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, టీడీపీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్‌లు పార్టీని సమర్థవంతంగా నడిపిస్తూ తిరుగులేని శక్తిగా పార్టీని మార్చారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. జూన్ మాసంలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆగష్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సు, ప్రారంభించనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నుండి తెలుగు తమ్ముళ్లు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.





## కడప ఎమ్మెల్యేను కలసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: కడపలో కడప శాసనసభ్యులు రెడ్డప్ప గారి మాధవి రెడ్డి – కడప పార్లమెంట్ అధ్యక్షులు పొలిటి బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డిలను గురువారం ఉదయం వారి నివాసం లో మర్యాదపూర్వకంగా దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టుపాటి లక్ష్మి,టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు కలిశారు. ఈ కార్యక్రమంలో దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి టౌన్ అధ్యక్షులు చిన్న యస్.వి. రామయ్య, ఆర్యవైశ్య టిడిపి నాయకులు బొగ్గవరపు సుబ్బారావు, మల్లి, నియోజకవర్గంలోని వివిధ హెూదాలో ఉన్న టిడిపి నాయకులు ఉన్నారు.

# గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలి: కలెక్టర్



కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామా లను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. కర్లపాలెం మండలం దమ్మన్నవారిపాలెం గ్రామ సంపద సృష్టి కేంద్రంను సంద ర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకట మురళి మాట్లాడుతూ భావితరాల కొరకు పర్యావరణాన్ని కాపాడాలని, పర్యావరణ పరిరక్షణతోనే ప్రజల ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. ఆ గ్రామంలో చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. 350 గృహాల నుంచి వెలువడే చెత్తను గ్రామం వెలుపల డంపింగ్ చేయడంపై అధికారులను ప్రశ్నించారు. ఆ గ్రామానికి ఇద్దరు క్లాప్ మిత్రులు ఉండడం ఏమిటని, జనాభా సంఖ్యను బట్టి క్లాప్ మిత్రులను ఏర్పాటు చేసుకోవాలని డిపిఓకి సూచించారు. ఏ గ్రామంలోనైనా చెత్త దిబ్బలు కనిపించరాదన్నారు. చెత్తను కాల్చి వేయడం ద్వారా పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. పరిసరాలలో పరిశుభ్రత లోపిస్తే ప్రజలు రోగాల భారిన పడతారన్నారు. ప్రతి ఇంటి వద్దనే ప్రజలు పొడి చెత్త, తడి చెత్తను వేరుపరిచేలా అవగాహన కల్పించాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు వేరుగా, ఇనుము వంటి లోహాలు వేరుగా, గాజు పదార్థాలు వేరుగా, భూమిలో కూలిపోయే పదార్థాలను వేరు చేసి చెత్త కుండిలో వేయాలన్నారు. కుళ్లిపోయే పదార్థాలను చెత్త సంపద కేంద్రంలో వేరుపరచి సంపద సృష్టికి సహకరించాలన్నారు. తద్వారా పర్యావరణా నికి ఎలాంటి హాని ఉండదనే విషయాలను గ్రామస్తులకు వివరించాలన్నారు. ప్లాస్టిక్ ఉద్గారాలను వేరుచేసి విక్రయించుకునే పద్ధతులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలలో అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. అధికారులు ఛాలెంజ్‌గా పనిచేయాలని సూచిం చారు. దుకాణాల వద్ద ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని నియంత్రించుకోవాలన్నారు. తదుపరి పర్యటనలో అధికారుల పద్ధతి మారకపోతే క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ గురపసాల వెంకటేశ్వరమ్మ, జలవనరుల శాఖ ఎస్ఈ వెంకట రత్నం, డిపిఓ ప్రభాకర్, బాపట్ల ఇంచార్జి ఆర్డీవో లవన్న, డిఈ జాకిర్, ఎండిఓ ఏ శ్రీనివాసరావు, తహసిల్దార్ సుందరమ్మ, ఈఓపిఆర్డి ఐనంపూడి శ్రీనివాస రావు, జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుకు పువ్వాడి శుభాకాంక్షలు



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికవడంపై పామూరు మండల టీడీపీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి అనేక దశాబ్దాలుగా శక్తివంతమైన నాయకత్వాన్ని అందించిన చంద్రబాబు మళ్లీ జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం గర్వకారణం అన్నారు. ఆయన దూరదృష్టి, అనుభవం తెదేపాకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. పార్టీ శ్రేణులు నూతన ఉత్సాహంతో ముందుకు సాగాలన్నదే సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అని పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు.

## ఎంపిడివో సురేష్‌బాబు అధ్యక్షతన సమీక్షా సమావేశం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో డి. సురేష్ బాబు అధ్యక్షతన మండల స్థాయి ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టార్గెట్ ప్రకారం కూలీలందరూ పనులకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధి సిబ్బందిని ఎంపిడివో సురేష్ బాబు ఆదేశించారు. ఫారం ఫండ్స్ వర్క్స్ వేగవంతానికి చర్యలు గైకొనాలన్నారు. వర్షాబావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పండ్ల తోటలు పెంపకంపై రైతులను ప్రోత్సహించి పనులను గుర్తించాలన్నారు. ఉపాధి కూలీలకు కనీస వేతనం వచ్చేలా కొలతలు ఇవ్వాలన్నారు. మండల ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ వాసంతి, ఎన్ఆర్ఈజీఎస్, హార్టికల్చరల్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పంగులూరు ఎంపిడివో కార్యాలయంలో యోగా డే

పంగులూరు, మేజర్‌న్యూస్: యోగా ద్వారా శారీరక దృఢత్వంతో పాటు, మానసిక ప్రశాంతత లభిస్తుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే స్వరూప రాణి అన్నారు. గురువారం పంగులూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశముల మేరకు యోగా డే నిర్వహించారు. యోగా కార్యక్రమం ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పిఎస్ఆర్వి ఎస్.కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో కె.స్వరూపరాణి, డిప్యూటీ యం.పి.డి.ఓ కె.సుమంత్ పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది సచివాలయం సిబ్బంది పాల్గొని యోగా కార్యక్రమాలు నిర్వహించారు.

## మహానాడు బహిరంగసభలో మండల టిడిపి శ్రేణులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం కడపలో జరిగిన పసుపుపండుగ మహానాడు బహిరంగసభలో మండలానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి, మండల టిడిపి సీనియర్ నాయకులు గోదాసు జయరాములు ఆధ్వర్యంలో పంచాయతీ నాయకులు నన్నసాని మహాలక్ష్మయ్య, కువ్వారపు యేసురత్నం, షేక్ అబ్దుల్ ఖాదర్, యన్.వరలక్ష్మయ్య యాదవ్, అన్నెబొయిన తిరపతయ్య, బండారు రాజు, పలువురు నాయకులు టిడిపి అభిమానులు అదేవిధంగా ఉప్పలపాడు గ్రామపంచాయతీకి చెందిన మండల తెలుగుయువత ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి, బొర్రాజు నారాయణ(రష్యా), ఇండ్ల లక్ష్మణ్, షేక్ ఖాజావలి, దుగ్గిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కత్తులపల్లె రాధారెడ్డి, బేరి రమణారెడ్డి, యం.నాగార్జున, చెరుకుపల్లె మల్లికార్జునరెడ్డి, కె.మౌలాలిరెడ్డి, రాయుడు, రాజశేఖర్, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అర్హులైన దివ్యాంగులకు కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు అందించాలి

### నగర పంచాయతీ కమిషనర్‌కు విన్నవించిన వికలాంగుల హక్కుల జిల్లా అధ్యక్షులు మదర్‌వలి



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని అర్హులైన దివ్యాంగులకు కార్పొరేషన్లకు సంబంధించిన సబ్సిడీ రుణాలను నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి జిల్లా అధ్యక్షులు ముల్లా మదర్ వలి గురువారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డిని కలిసి దివ్యాంగుల సమస్యలను విన్నవించారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన దివ్యాంగులకు బి.సి, ఎస్సీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు జీ.వో. ఎం.ఎస్. నెంబర్. 43 ప్రకారం 5శాతం రిజర్వేషన్ అమలుపరచాలని కోరారు.మండలంలోని కొన్ని బ్యాంకులలో రుణాలు పొందాలంటే చాలా కష్టంగా మారిందన్నారు. దివ్యాంగులు మీరు ఏ విధంగా రుణాలు చెల్లిస్తారని దివ్యాంగుల ఆత్మ గౌరవాన్ని కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు. ఇది మంచిది కాదని జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం విచారించిన తర్వాతే చర్యలు తీసుకోవాలని చెప్పారు. కమిషనర్‌ను కలిసిన వారిలో సయ్యద్. సుభాని, మందుల. కృష్ణ, సయ్యద్. ఆరిఫార్, మస్తాన్ భాష తదితరులు ఉన్నారు.